VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మంగళవారం 18 జూన్ 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:01 సంచిక: 334

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

2లో

28 మంది ఐపీఎస్ ల బదిలీ

# 10 వేల మందికి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి!

హైదరాబాద్: రాష్ట్రంలోని మల్టీ జోన్-1(వరంగల్) పరిధిలోని 19 జిల్లాల్లో దాదాపు 10 వేల మంది ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందనున్నారు. ఇందుకు సంబంధించి ఏ క్షణమైనా ఉత్తర్వులు వెల్లడి కావచ్చని సమాచారం. ఆ వెంటనే వారికి కేటాయించిన కొత్త స్థానాల్లో చేరనున్నారు. భాషా పండితులు, పీఈటీలతోపాటు సెకండరీ గ్రేడ్ టీచర్లు(ఎస్‌జీటీ) కూడా ఆయా సబ్జెక్టు నిపుణులుగా పదోన్నతి పొందనున్నారు. ఉద్యోగోన్నతి పొందే మొత్తం టీచర్లలో 5,800 మందికిపైగా భాషా పండితులు, పీఈటీలే ఉన్నారు. రాష్ట్రంలోని భాషా పండితులు, పీఈటీల 15 ఏళ్ల కల ఫలిస్తూ.. స్కూల్ అసిస్టెంట్లుగా ఎట్టకేలకు పదోన్నతి పొందనున్నారు. మల్టీ జోన్-1లోని 19 జిల్లాల్లో సుమారు 4,900 మంది భాషా పండితులు, 900 మంది పీఈటీలు ఉన్నారు. అత్యధికంగా నిజామాబాద్‌లో 454 మంది భాషా పండితులు, ఖమ్మం జిల్లాలో 107 మంది పీఈటీలు పదోన్నతి

అందుకోనున్నారు. దీంతో భాషా పండితులు.. స్కూల్ అసిస్టెంట్ భాషా ఉపాధ్యాయులు, పీఈటీలు.. స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్లు అవుతారు. వారిలో నాలుగో వంతు మందికి రెండు ఇంక్రిమెంట్లు దక్కనున్నాయి. మరో రెండు మూడు రోజుల్లో మల్టీ జోన్-2(హైదరాబాద్)లోని 14 జిల్లాల్లో కూడా పదోన్నతులు లభించనున్నాయి.

**రాష్ట్రంలోని మల్టీ జోన్-1(వరంగల్) పరిధిలోని 19 జిల్లాల్లో దాదాపు 10 వేల మంది ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందనున్నారు. ఇందుకు సంబంధించి ఏ క్షణమైనా ఉత్తర్వులు వెల్లడి కావచ్చని సమాచారం. ఆ వెంటనే వారికి కేటాయించిన కొత్త స్థానాల్లో చేరనున్నారు.**

**వారిలో దాదాపు 4900 మంది భాషా పండితులు, 900 మంది పీఈటీలు**

**మల్టీ జోన్-1 పరిధిలోని 19 జిల్లాల్లో ఏ క్షణమైనా ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశం**





## 20న కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కి సన్మానం

హైదరాబాద్: రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్రమంత్రులు, మరో ఆరుగురు బీజేపీ ఎంపీల సన్మాన కార్యక్రమంలో స్వల్పమార్పులు చోటుచేసుకున్నాయి. తొలుత ఈ నెల 19న వారికి సన్మాన కార్యక్రమం జరపాలని రాష్ట్ర పార్టీ నిర్ణయించిది. అయితే ఈ కార్యక్రమాన్ని 20 వతేదీ సాయంత్రానికి వాయిదా వేసినట్టుగా పార్టీ ముఖ్య నేతల సమాచారం. ఈ నెల 19న ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన నూతన కేబినెట్ తొలిసమావేశం జరగనుండడంతో ఈ మార్పు జరిగినట్టు తెలుస్తోంది. ఈ భేటీకి కేబినెట్ మంత్రి హోదాలో బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తప్పనిసరిగా పాల్గొనాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సన్మాన కార్యక్రమం 19వ తేదీకి బదులు 20వ తేదీకి వాయిదా వేసినట్టు పార్టీవర్గాల సమాచారం. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్‌కుమార్ 19న నగరానికి చేరుకుని కరీంనగర్‌కు వెళ్తారు. 20వ తేదీ సాయంత్రం తిరిగి ఆయన బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుని, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మిగతా ఎంపీలతో కలిసి ఓపెన్‌టాప్ జీప్‌లో ర్యాలీగా పార్టీ ఆఫీసుకు చేరుకుంటారని తెలుస్తోంది. సన్మాన కార్యక్రమం ఇలా...

గురువారం (20న) సాయంత్రం 4గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి నాంపల్లిలోని పార్టీ కార్యాలయం వరకు కేంద్రమంత్రులు, ఎంపీలను ర్యాలీగా తీసుకు రానున్నారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద 'సెల్యూట్ తెలంగాణ'పేరిట సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది ఎంపీలు, అసెంబ్లీకి గెలిచిన 8 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్ (యూపీ నుంచి ప్రాతినిధ్యం)ను ఘనంగా సన్మానించనున్నారు.

## నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్

**వారికిచ్చిన హామీలను అమలు చేయాలి**

**బిఆర్ఎస్ సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ డిమాండ్**

2లో..



## హైదరాబాద్‌లో భారీ వర్షం

**ఈదురుగాలులతో భారీ వృక్షం నేలమట్టం**

**హైదరాబాద్,:** హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. గత మూడురోజులుగా ఉకకపోత, ఎండలతో ఉన్నజనానికి ఊరటనిచ్చింది. సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృత్తమే భారీ వాన కురిసింది. మధ్యాహ్నం 3 గంటల తర్వాత భారీ వర్షం కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రేటర్ హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. నగరంలోని జూబ్లీహిల్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఒః నగర్, కొత్తపేట, దిల్ సుఖ్ నగర్, మలక్ పేట, సంతోష్ నగర్, ఐస్ సదన్, ఉప్పల్, కాప్రా, మేడ్చల్, మాదాపూర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, కొండాపూర్, మియాపూర్, బీహెచ్‌ఈఎల్, సికింద్రాబాద్, బేగంపేట, అమీర్‌పేటలో భారీ వర్షం పడుతోంది. ఫిలింనగర్‌లో భారీ వర్షం పడింది. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా జీహెచ్‌ఎంసీ అలర్ట్ అయింది. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దంటూ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ బల్దియా సూచించింది.. రాగల గంటపాటు నగరవ్యాప్తంగా భారీ వర్షం పడుతుందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. వర్షం పడుతుండటంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య నెలకొంది. ఈదురుగాలుల కారణంగా టోలిచౌకీ-గోల్కొండ ఎండీ లైన్స్‌లో 200 ఏళ్ల నాటి వృక్షం నేలకూలింది. ఈ ఘటనలో ఒక వ్యక్తికి గాయాలు కాగా.. నాలుగు ద్విచక్రవాహనాలు ధ్వంసమయ్యాయి.



# ఘోర రైలు ప్రమాదం..15 మంది మృతి

**రైలు ప్రమాద ఘటనాస్థలికి వైష్ణీవీ అశ్విన్**

**ఎక్స్‌గ్రేషియా పది లక్షల చెల్లింపు**

**న్యూఢిల్లీ:** పశ్చిమబెంగాల్ లోని డార్జిలింగ్ జిల్లాల్లో కంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్, గూడ్సు రైలు ఢీకొన్న ఘటనలో మృతులకు ఎక్స్‌గ్రేషియాను పెంచారు. ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోగా, 60 మందికి పైగా గాయపడ్డారు. దీంతో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ హుటాహుటిన డార్జిలింగ్ బయలుదేరి వెళ్లారు. ప్రమాద ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మృతుల కుటుంబాలకు ప్రధాన మంత్రి జాతీయ సహాయనిధి నుంచి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ.50 వేలు చొప్పున ప్రకటించారు. ఆ తర్వాత ఎక్స్‌గ్రేషియా పెంపును అశ్విని వైష్ణవ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు, స్వలంగా గాయపడిన బాధితులకు రూ.50,000 ఎక్స్‌గ్రేషియా కంపెన్సేషన్ ఇవ్వనున్నట్టు ప్రకటించారు. న్ఎఫ్ఆర్ జోన్‌లో ప్రమాదం జరగడం దురదృష్టకమని, యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు జరుగుతున్నాయని అశ్వని వైష్ణవ్ తెలిపారు. రైల్వే, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ పూర్తి సమన్వయంతో చర్యలు చేపట్టినట్టు చెప్పారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్నారని, సీనియర్ అధికారులు ఘటన స్థలికి చేరుకున్నారని వివరించారు. మృతుల సంఖ్య ఎంతనేది మాత్రం ఆయన తన పోస్ట్‌లో స్పష్టం చేయలేదు. బోగీలలో చిక్కుకున్న వారిని వెలికితీసే చర్యలు కొనసాగుతున్నందున మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పలు వార్తా సంస్థలు చెబుతున్నాయి.



## తాడేపల్లి ప్యాలెస్‌కు ప్రైవేట్ సెక్యూరిటీ

**సొంతంగానే నియమించుకున్న జగన్**

**అమరావతి:** ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ నివాసం ఉంటున్న తాడేపల్లిలోని ఇంటి దగ్గర ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేసుకున్నారు. హైదరాబాద్ లోటస్ పాండ్ లోని ఇంటి ఎదుట ఆక్రమణల తొలగింపు తర్వాత.. తాడేపల్లిలోని ఇంటి విషయంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. సీఎం హోదాలో ఇప్పటి వరకు హైదరాబాద్ లోటస్ పాండ్ ఇంటికి సైతం ఏపీ సర్కార్ సెక్యూరిటీ ఇచ్చింది. అదే విధంగా తాడేపల్లిలోని తన క్యాంప్ ఆఫీసుగా ఉన్న ఇంటికి కూడా ప్రభుత్వ సెక్యూరిటీ ఉండేది. జగన్ ఓడిపోయిన తర్వాత.. ఆ సెక్యూరిటీని తగ్గించింది. జగన్ ఇప్పుడు కేవలం ఎమ్మెల్యే మాత్రమే కావటం.. ప్రతిపక్ష హోదా కూడా లేకపోవటంతో.. నిబంధనల ప్రకారం ఎమ్మెల్యేకు ఉండాల్సిన భద్రతను మాత్రమే ఇస్తుంది ఏపీలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం. ఈ క్రమంలోనే తాడేపల్లిలోని ఇంటి దగ్గర భద్రత కోసం ప్రైవేట్ ఏజెన్సీకి చెందిన 30 మంది సెక్యూరిటీ గార్డులను నియమించుకున్నట్లు సమాచారం. ఈ మేరకు 2024, జూన్ 17వ తేదీ ఉదయం.. ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది.. తాడేపల్లిలోని జగన్ ఇంట్లోకి వెళుతున్న వీడియో వైరల్ అయ్యింది. ఈ విషయాన్ని జాతీయ పత్రిక ప్రతినిధి ఎక్స్ లో పోస్టు చేయటంతో వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే విజయవాడ తాడేపల్లిలోని జగన్ ఇంటి ఎదుట ఉన్న రోడ్డుపై రాకపోకలను పునరుద్ధరించటం జరిగింది.



వేగుచుక్క
TELUGU DAILY NEWS
తెలంగాణ
2 18-6-2024

# ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం

**హైదరాబాద్:** బీఆర్ఎస్ హయాంలో అస్తవ్యస్థమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 12 ఏళ్ల తర్వాత గ్రూప్ 1 పరీక్షను తామే నిర్వహించామని చెప్పారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని చెప్పారు. పింఛన్ల పెంపులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఏపీ సీఎం చంద్రబాబును ఆదర్శంగా తీసుకోవాలన్న మాజీ మంత్రి హరీశ్ వ్యాఖ్యలకు కౌంటర్ వేశారు. హరీశ్ రావు చంద్రబాబును ఉదాహరణగా తీసుకున్నారంటే ఆయన పరిస్థితి ఏంటో అర్థమవుతుందని విమర్శించారు. తాము తెలంగాణ ప్రజలు ఆలోచనలను అమలు చేస్తాం కానీ.. ఏపీ ఆలోచనలు కాదన్నారు. తాము చెప్పిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఆశ వర్కర్ల గురించి మాట్లాడే హక్కు హరీష్ కు లేదన్నారు. వాళ్ల హయాంలో ఆశా వర్కర్స్ ను గుర్రాల తో తొక్కించారని విమర్శించారు. త్వరలోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పారు. పెద్దపల్లిలో జరిగిన ఘటనపై విచారణ జరుగుతుందన్నారు శ్రీధర్ బాబు. ఘటన జరగడం దురదృష్టకరమని.. శాంతి భద్రత విషయంలో తమ ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. మెదక్‌లో జరిగిన మతఘర్షణల విషయంలో సీరియస్ గా ఉన్నాం.. ఘటన వెనక ఎవరి హస్తం ఉన్నా ఉక్కు పాదంతో అణిచివేస్తామని చెప్పారు.

---------

# నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్

**హైదరాబాద్:** కాంగ్రెస్ మోసం చేసిందని నిరుద్యోగ యువత ఆందోళన చేస్తోందని, యువతను రెచ్చగొట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. బేషజాలకు వెళ్లకుండా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని సూచించారు. గ్రూప్ 1లో వన్ ఈస్ట్ హండ్రెడ్ చొప్పున మెయిన్స్‌కు అవకాశం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక ఆ మాట ఎందుకు తప్పారని ప్రశ్నించారు. గ్రూప్ టూకు మరో 2 వేలు, గ్రూప్ త్రీకి మరో 3 వేల ఉద్యోగాలు జోడించి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పరీక్షకు.. పరీక్షకు మధ్య కనీసం రెండు నెలల వ్యవధి ఉండాలని, అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా జాబ్ క్యాలండర్ ఎందుకు ఇవ్వలేదని హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ ఏమైందని నిలదీశారు. డీఎస్సీని11వేలకే ఎందుకు పరిమితం చేశారన్నారు. వచ్చే ఆరు నెలల్లో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ పూర్తి చేయాలని, కోదండరామ్ కూడా పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కోదండరామ్ భాధ్యత తీసుకుని గౌరవం నిలుపుకోవాలని, విద్యార్థుల పక్షాన ప్రజా పోరాటానికి శ్రీకారం చుడతామని హరీష్ రావు పేర్కొన్నారు. నిరుద్యోగ యువతి, యువకులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ జాడ పత్తా లేదని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రూప్ పోస్టులు పెంచాలని కోరారు, ఇప్పుడు గ్రూప్ విద్యార్థులు పోస్టులు పెంచాలని కోరితే స్పందించడం లేదన్నారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో పాస్ అయిన విద్యార్థులకు 1:50 కాకుండా 1:100 చొప్పున మెయిన్స్ ఎగ్జామ్‌కు అవకాశమివ్వాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. తద్వారా ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు మేలు జరుగుతుందని చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 1:100 విధానం అమలు చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ సాక్షిగా చెప్పారని గుర్తుచేశారు. ఉపముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం యుతను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని నిలదీయాలని అభ్యర్థులు బీఆర్ఎస్ కార్యాలయానికి వచ్చి వినతిపత్రం ఇచ్చారని చెప్పారు. గ్రూప్స్ పరీక్షలకు మధ్య వ్యవధి ఉండాలని అభ్యర్థులు కోరుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వచ్చి ఆరు నెలలయిందని, ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని విమర్శించారు. పింఛన్ ఎప్పుడిస్తరని అవ్వతాతలు అడుగుతున్నారని చెప్పారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు క్రమం తప్పకుండా పెన్షన్ వచ్చేందని అంటున్నారని తెలిపారు. రెండు నెలల నుంచి ఆసరా పింఛన్ రావడం లేదని వెల్లడించారు. అవ్వతాతలకు ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న పింఛన్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన పేరుతో తీసుకున్న ఆరు గ్యారంటీల దరఖాస్తులు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రజాపాలన ఆచరణలో ఏమైందన్నారు. పేదల పట్ల ఇంత వివక్ష ఎందుకని నిలదీశారు. ఏపీ సీఎం మొదటి సంతకంతో పింఛన్ రూ.4 వేలకు పెంచారని, మీరు ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పాలన్నారు. పక్కన ఆంధ్రప్రదేశ్ ఇచ్చినప్పుడు మీరెందుకు ఇవ్వలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వికలాంగులకు రూ.6 వేల పింఛన్ వెంటనే ఇవ్వాలన్నారు. చేనేత, గీత కార్మికులకు, ఎయిడ్స్ రోగులు, డయాలసిస్ పేషెంట్లకు బీఆర్ఎస్ హాయంలో పెద్ద ఎత్తున పింఛన్ ఇచ్చామని చెప్పారు. ఇంటికి రెండు పింఛన్లు ఇస్తామన్నారని గుర్తుచేశారు. ఉద్యోగులకు ప్రతి నెల 1న జీతాలు ఇస్తే ఆశా వర్కర్లు ఎందుకు వైద్యవిధాన పరిషత్‌కు వస్తారని ప్రశ్నించారు. ఎన్‌హెచ్ఎం కింద 17 వేల మంది పనిచేస్తున్నారని, వారికి వెంటనే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐదు నెలల నుంచి సఫాయి కార్మికులకు ఎందుకు వేతనాలు ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. వెంటనే గ్రామపంచాయతీయలకు నిధులు విడుదల చేయాలన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులపై కేసీఆర్ బొమ్మ ఉందని ఇవ్వట్లేదని, 1.5 లక్షల మంది చెక్కుల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లు రోడ్లు ఎక్కుతున్నారని, 60 వేల మంది జీతాల కోసం వేచిచూస్తున్నారన్నారు.



# డిప్యూటి స్పీకర్ పదవిపై కన్నేసిన కాంగ్రెస్
## విపక్షాలకు ఇవ్వాల్సిందే అన్న డిమాండ్

**న్యూఢిల్లీ:** 18వ లోక్‌సభ తొలి సమావేశాలు జూన్ 24 నుంచి ప్రారంభం కానున్న వేళ స్పీకర్ ఎన్నిక ఆసక్తి కానుంది. తొలిరోజు సభ్యుల ప్రమాణస్వీకారం, స్పీకర్ ఎన్నిక ఉంటుంది. అయితే, తాజా ఎన్నికలో 233 స్థానాల్లో గెలుపొందిన విపక్ష 'ఇండియా' కూటమి.. డిప్యూటీ స్పీకర్ పదవి కావాలని
డిమాండు చేస్తోంది. అదేవిధంగా స్పీకర్ పదవిని తీసుకోవాలంటూ.. సంకీర్ణ ప్రభుత్వంలోని భాజపా మిత్రపక్షాలకు సూచిస్తోంది. ఇందుకు మద్దతు కూడా ఇస్తామని ప్రకటిస్తోంది. ఈ క్రమంలో ప్రతిపక్ష నేతను ఉప సభాపతిగా అంగీకరించకుంటే స్పీకర్ పదవికి ఎన్నిక నిర్వహించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ఓ కాంగ్రెస్ సీనియర్ నేత పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభలో బలం పెంచుకున్న విపక్ష పార్టీలు.. స్పీకర్ ఎన్నికపై కన్నేశాయి. తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వకుంటే.. స్పీకర్ ఎన్నిక నిర్వహించాలనే డిమాండును తెరమీదకు తెస్తున్నాయి. దీంతో దశాబ్దాలుగా ఏకాభిప్రాయంతోనే జరుగుతున్న లోక్‌సభ స్పీకర్ ఎన్నిక సంప్రదాయానికి తెర పడుతుందా? అనే చర్చ మొదలైంది. ఒకవేళ అదే జరిగితే.. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా స్పీకర్ ఎన్నికకు శ్రీకారం చుట్టినట్లవుతుంది. స్వాతంత్ర్యానికి ముందు పార్లమెంటును సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీగా పేర్కొనేవారు. ఈ క్రమంలో 1925–1945 మధ్య కాలంలో ఆరుసార్లు స్పీకర్ల ఎన్నిక జరిగింది. విఠల్‌భాయ్ జే పటేల్ (రెండుసార్లు), మహమ్మద్ యాకూబ్,
ఇబ్రహీం రహ్మతొల్లా, శణ్ముఖం శెట్టి, సర్ అబ్దుల్ రహీమ్, జీవీ మావలంకర్ ఈ జాబితాలో ఉన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ పరిషత్, తాత్కాలిక పార్లమెంటు స్పీకర్‌గా జీవీ మావలంకర్ కొనసాగారు. 1952లో తొలి సార్వత్రిక ఎన్నికల తర్వాత లోక్‌సభ, రాజ్యసభలు ఏర్పాటయ్యాయి. 1956లో మావలంకర్ మరణంతో డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న అయ్యంగార్.. స్పీకర్ అయ్యారు. ఆ తర్వాత 1957లో రెండో సాధారణ ఎన్నికల తర్వాత కూడా స్పీకర్‌గా నియమితులయ్యారు. అలా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లోక్‌సభ స్పీకర్ ఎన్నిక ఏకాభిప్రాయంతోనే జరుగుతోంది. ఎంఏ అయ్యంగార్, జీఎస్ ధిల్లాన్, బలరాం జాఖడ్, జీఎంసీ బాలయోగి మాత్రమే రెండుసార్లు స్పీకర్‌గా ఎన్నికయ్యారు.

# 28 మంది ఐపీఎస్ ల బదిలీ

**హైదరాబాద్,:** తెలంగాణలో రెండు రోజుల కిందట భారీగా ఐఏఎస్ ల బదిలీ జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా భారీగా ఐపీఎస్‌ల బదిలీలు చేపట్టింది. పలు జిల్లాల ఎస్పీలు సహా ఏకంగా 28 మంది ఐపీఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సోమవారం రాత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేసారు. హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా రాహుల్ హెగ్డే, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా రుత్‌రాజ్, సీఐడీ ఎస్పీగా విశ్వజిత్ కంపాటి, జోగులాంబ గద్వాల ఎస్పీగా టి. శ్రీనివాసరావు, సూర్యాపేట ఎస్పీగా సన్‌ప్రీత్‌సింగ్, జగిత్యాల ఎస్పీగా అశోక్ కుమార్, మహబూబ్ నగర్ ఎస్పీగా జానకీ ధరావత్, మంచిర్యాల డీసీపీగా భాస్కర్, బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ నియమితులయ్యారు. హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ సుబ్బారాయుడును డీజీపీ ఆఫీసుకు అటాచ్ చేశారు.

# ఖైరతాబాద్ వినాయకుడి ఎత్తు 70 అడుగులు

**హైదరాబాద్:** వినాయక చవితి కోసం ఖైరతాబాద్‌లో నెలకొల్పే భారీ గణపతి విగ్రహం ఎత్తు ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. ఈ అత్యంత ఎత్తైన విగ్రహం తయారీ మొదలుపెట్టినప్పటి నుంచి ప్రతిష్ఠించి, పూజలందుకొని నిమజ్జనం జరిగే వరకూ ఏటా ఎంతో ప్రత్యేకత సంతరించుకుంటుంది. అంతటి ప్రాముఖ్యం ఉన్న ఖైరతాబాద్ గణేశుడి విగ్రహం తయారీ కోసం తొలుత కర్ర పూజ నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తుంది. ఆ కర్రపూజను నేడు నిర్వాహకులు జరిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ 7న వినాయక చవితి పండుగ రానుంది. అప్పుడు ప్రతిష్ఠించబోయే భారీ గణనాథుడి విగ్రహ తయారీ పనులు ఇప్పటి నుంచే తయారు చేయడం మొదలుపెట్టారు. ఈ వినాయక విగ్రహం ఏర్పాటుకు నేడు కర్ర పూజ జరిగింది. ఈ కర్ర పూజ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్నారు. కర్రపూజ పూర్తయిన తర్వాత ఎమ్మెల్యే దానం నాగేందర్ మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్‌లో పర్యావరణహిత విగ్రహం ఏర్పాటు చేస్తామని.. సంప్రదాయం ప్రకారం నేడు కర్రపూజ చేసి విగ్రహం తయారీని ప్రారంభించామని చెప్పారు. గతంలో కంటే మెరుగ్గా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిన విషయాన్ని చెప్పారు. దాని ప్రకారం అన్ని విభాగాలను సిద్ధం చేస్తున్నామని.. రాబోయే రెండుమూడు రోజుల్లో ఉత్సవ కమిటీలతో సమావేశం జరుపుతామని దానం నాగేందర్ చెప్పారు. వచ్చిన ప్రతి భక్తుడికి ప్రసాదం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని దానం నాగేందర్ చెప్పారు.

ఖైరతాబాద్ గణపతిని నెలకొల్పడం మొదలుపెట్టి.. ఈ ఏడాదితో 70 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈసారి 70 అడుగుల మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించాలని నిర్వహకులు నిర్ణయించినట్లు దానం చెప్పారు. గతేడాది ఇక్కడ ఖైరతాబాద్ వినాయకుడు 45 నుంచి 50 టన్నుల బరువుతో 63 అడుగుల ఎత్తులో నెలకొల్పిన సంగతి తెలిసిందే. ఇప్పుడు పూర్తి మట్టి విగ్రహంగా సరికొత్త రికార్డు సృష్టించనున్నాడు.

# గంజాయి విక్రయాలకు చెక్ పెడతాం

అమరావతి :రాబోయే 100 రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి విక్రయాలకు చెక్ పెడతామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రజా దర్బార్‌ను అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. బక్రీద్ సందర్భంగా మంగళగిరి ఈద్గాలో నిర్వహించిన ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం లోకేశ్ మీడియాతో మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముగ్గురు తెదేపా కార్యకర్తలను వైకాపా నేతలు హత్య చేసినా సంయమనం పాటిస్తున్నామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నడుచుకుంటున్నామని చెప్పారు. తమ కార్యకర్తలకు ఆగ్రహం వ్యక్తం చేస్తే వాళ్లు ఎక్కడ ఉంటారో తెలుసుకోవాలన్నారు. రుషికొండ ప్యాలెస్ వ్యవహారంలో ఇంకా బయటికి రావాల్సిన చిత్రాలు చాలా ఉన్నాయని వ్యాఖ్యానించారు. మంగళగిరి ప్రజల కోసం మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్'కు అనూహ్య స్పందన లభిస్తోంది. గత రెండు రోజులుగా ఆయన ప్రజా దర్బార్ పేరిట ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న విషయం తెలిసిందే. సోమవారం కూడా నియోజకవర్గానికి చెందిన ప్రజలు ఉండవల్లిలోని ఆయన నివాసానికి తరలివచ్చి తమ సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకువచ్చారు. జీతాలు పెంచాలని అంగన్వాడీ టీచర్లు, బదిలీల కోసం ఉపాధ్యాయులు, ఉపాధి కల్పించాలని నిరుద్యోగులు ఆయనకు విన్నవించారు. విద్య, వైద్య ఖర్చులకు సాయం అందించాలని పలువురు కోరారు. వైకాపా నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని భూములను బలవంతంగా లాక్కున్నారని, తమకు న్యాయం చేయాలని పెద్దఎత్తున ఫిర్యాదులు అందాయి. అందరి సమస్యలను ఓపికగా విన్న లోకేశ్... సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతామంటూ వారికి భరోసా ఇచ్చారు.

# రుషికొండ కట్టడాలపై దుష్ప్రచారం

**విశాఖపట్టణం:** ఋషికొండపై జగన్ నిర్మించిన కట్టడాలపై తెలుగుదేశం పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, జగన్ సొంత భవనాల్లా రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, రుషికొండ భవనాలపై వాస్తవాలను ప్రజలను గమనించాలని వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ అన్నారు. టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రుషికొండ భవనాలపై చేసిన వ్యాఖ్యలపై స్పందించిన అమరనాథ్ సోమవారం విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. నాలుగు నెలల క్రితమే రుషికొండ భవనాలను ప్రారంభించామని, ఆ భవనాలను ఎలా ఉపయోగించుకోవాలో ప్రభుత్వం ఆలోచన చేయాలని సూచించారు. ుాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్ విశాఖ పర్యటనకు వచ్చిన సందర్భంలో రుషికొండ భవనాలను వినియోగించుకోవాలని, రుషికొండపై కట్టిన భవనాల్లో జగన్ మోహన్
రెడ్డి ఉండరని అమరనాథ్ అన్నారు. విశాఖను రాజధానిగా ప్రకటన చేసిన తర్వాత రుషికొండ నిర్మాణంపై త్రీ మెన్ ఐఏఎస్ అధికారులతో కమిటీ వేశారని, ఆ కమిటీ నివేధిక ఇచ్చిన తరువాతే రుషికొండ భవనాలను నిర్మించారని తెలిపారు. టీడీపీ నేతలు జగన్‌పై, ఆయన కుటుంబంపై బురద జల్లాలని చూడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు ఎంత ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసునని అమరనాథ్ అన్నారు. హైదారాబాద్‌లో ఇల్లు నిర్మించుకునే సమయంలో చంద్రబాబు ప్రైవేట్ హోటల్‌లో ఉండి కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని విమర్శించారు. అమరావతిలో చంద్రబాబు తాత్కాలిక భవనాలు నిర్మిస్తే, వైఎస్ జగన్ రుషికొండ పై శాశ్వత భవనాలు నిర్మించారన్నారు. ఇప్పటికైనా టీడీపీ నేతలు ప్రజలను తప్పు తోవ పట్టించే ప్రయత్నం మానుకోవాల న్నారు. రుషికొండపై ఉన్నవి ప్రభుత్వ భవనాలని గుర్తించాలన్నారు. గీతం యూనివర్సిటీ భూ ఆక్రమణలను గంటా శ్రీనివాసరావు చూపిస్తే బాగుండేదని అమరనాథ్ అన్నారు.

# ఆరోగ్యశాఖలో అవకతవకలపై విచారణ


**తిరుపతి:** ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. వైద్యారోగ్య శాఖను పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో నాడు–నేడు, ఆరోగ్యశ్రీలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య కళాశాలల ఏర్పాటులో అప్పటి ప్రభుత్వం నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. 'గత ప్రభుత్వంలో జరిగిన తప్పులన్నీ సరి చేస్తాం. వైద్యంలో రాష్ట్రాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించి చికిత్స, నివారణకు చర్యలు తీసుకుంటాం. వైద్యారోగ్య శాఖ సిబ్బంది సంక్షేమ, ఆసుపత్రుల్లో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తాం. ఎయిమ్స్ తరహాలో ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యానికి చర్యలు తీసుకుంటాం' అని సత్యకుమార్ తెలిపారు. రుయా ఆసుపత్రిలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ.. ఆరోగ్యశాఖను అనారోగ్య శాఖగా మార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.

# తొత్తులుగా వ్యవహరించిన వారు వెళ్లిపోవచ్చు

**సింహాచలం:** గత ప్రభుత్వంలో కొందరు పోలీస్ అధికారులు దురుసుగా ప్రవర్తించారని, స్వామి సేవలో తరించారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అలాంటి వారు మారాలని లేకుంటే ఉద్యోగం వదిలి వెళ్లాలని అన్నారు. ఇకపోతే రాష్ట్రంలోని ప్రజలందరికీ మంచి జరగాలని సింహాద్రి అప్పన్న స్వామిని కోరుకున్నానని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సింహాచలంలో స్వామి వారిని ఆమె దర్శించుకున్నారు. తొలుత ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అనిత మీడియాతో మాట్లాడారు. మంత్రి పదవి వచ్చిన తర్వాత అప్పన్న స్వామిని దర్శించుకోవాలని ఇక్కడికి వచ్చానని తెలిపారు. సింహాచలం దేవస్థానం భూములు ఒక్క గజం కూడా అన్యాక్రాంతం కాకుండా చూస్తానన్నారు. పంచగ్రామాల భూ సమస్యకు
త్వరలోనే పరిష్కారం లభిస్తుందని చెప్పారు. వైకాపా ప్రభుత్వంలో కొంతమంది పోలీసు అధికారులు ఆ పార్టీ నేతలకు తొత్తులుగా పనిచేశారని అనిత విమర్శించారు. ఇప్పటికీ వారిలో వైకాపా రక్తం ప్రవహిస్తున్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. జగన్‌పై
ఇంకా ప్రేమ ఉంటే ఉద్యోగానికి రాజీనామా చేసి ఆ పార్టీ కోసం పనిచేసుకోవాలని హితవు పలికారు. శాంతిభద్రతల విషయంలో ఎవరు తప్పుచేసినా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ముఖ్యంగా మహిళలకు అన్యాయం జరగకుండా చూస్తానని తెలిపారు.

# పార్టీకి, ప్రభుత్వానికి మధ్య వారది మీరే

అమరావతి: ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్‌కు ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కీలక సూచనలు చేశారు. పార్టీకి ప్రభుత్వానికి మధ్య వారధి మీరే. మీ కష్టాన్ని చూసి రాష్ట్ర అధ్యక్షుడిగా కీలక బాధ్యతలిచ్చాం. సీనియర్ల సూచనలు, జూనియర్ల మద్దతుతో పార్టీలో యువరక్తాన్ని చేర్చండి అని పల్లాకు సీఎం సూచించారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఐదేళ్లు పడిన కష్టం, పార్టీ బలోపేతం కోసం చేసిన కృషిని గుర్తించి అతిపెద్ద బాధ్యత అప్పగించామని పల్లా శ్రీనివాస్‌తో సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన నేపథ్యంలో ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబును పల్లా శ్రీనివాస్ యాదవ్ కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. 'సామర్థ్యంపై నమ్మకంతో అతిపెద్ద బాధ్యత నీకు అప్పగించాం. సమర్థమంతంగా నిర్వహించాలి. అధికారంలో ఉన్నపుడు ప్రతి కార్యకర్తను దగ్గరకు చేర్చుకోవాలి. ప్రతి ఒక్కరికి తగు గౌరవం కల్పించాలి. ప్రత్యేకంగా యువతను పార్టీలోకి ఆహ్వానించాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల నుంచి యువతను రాజకీయాల్లోకి స్వాగతించాలి. యువతతోనే సమాజంలో మార్పులు సాధ్యమవుతాయి. జాతీయ అధ్యక్షుడిగా పార్టీ పరంగా, సీఎంగా ప్రభుత్వ పరంగా అండగా ఉంటాను. నిత్యం కార్యకర్తలతో అనుసంధానమై పార్టీకి ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలి. పార్టీ పరంగా అన్ని రకాలుగా సంపూర్ణ మద్దతు ఇస్తాను. సీనియర్ల సూచనలు, జూనియర్లు, యువత మద్దతుతో పార్టీని మరింత బలోపేతం చేయాలి. వచ్చే నెల నుంచి పార్టీ మెంబర్‌షిప్ డ్రైవ్‌ను కూడా పున:ప్రారంభించాలి' అని చంద్రబాబు సూచించారు. వీలైనంత త్వరగా నామినేటెడ్ పదవుల్లో పని చేసిన కార్యకర్తల్ని నియమించి గౌరవించాలని పల్లా శ్రీనివాస్ యాదవ్‌కు చంద్రబాబు సలహా ఇచ్చారు. అదే సమయంలో పార్టీ కోసం పని చేసిన ప్రతి నాయకుడికి తగిన గుర్తింపు ఇవ్వాలని చెప్పారు. చంద్రబాబుని కలిసిన అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌ను కూడా పల్లా శ్రీనివాస్ యాదవ్ కలిశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించినందుకుగానూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. 'నాకంటే పెద్ద బాధ్యత మీపై ఉంచారు. ప్రతి క్షణం కార్యకర్త నుంచి నాయకుల వరకు అందరికీ తోడుగా నిలవాలి' అని పల్లాకు సూచించారు. కొన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు, నాయకులు స్తబ్దుగా ఉన్నారని, వారందరినీ క్రియాశీలకం చేయాల్సిన గురుతర బాధ్యత ఉందని లోకేశ్ గుర్తుచేశారు. పార్టీ కార్యాలయంలో మెరుగైన వ్యవస్థను ఏర్పాటు చేయబోతున్నామని, తద్వారా ప్రతి మంత్రి కూడా నెలలో కనీసం ఒక రోజు పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉండబోతున్నారని లోకేశ్ తెలిపారు.



వేగుచుక్క
TELUGU DAILY NEWS
3
18-6-2024

# రాజ్యసభలో బిఆర్ఎస్ నేతగా కెఆర్ సురేశ్ రెడ్డి

**హైదరాబాద్:** రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్గా రాజ్యసభ సభ్యుడు, సీనియర్ నేత కేఆర్ సురేశ్‌రెడ్డిని ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియమించారు. ప్రస్తుతం ఫ్లోర్‌లీడర్‌గా కే కేశవరావు కొనసాగుతుండగా.. ఆయన స్థానంలో కేఆర్ సురేశ్‌రెడ్డిని నియమిస్తున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు రాజ్యసభ, లోక్‌సభ సెక్రెటరీ జనరల్స్‌కు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు విడివిడిగా లేఖ రాశారు. మొన్నటి వరకు ఫ్లోర్ లీడర్‌గా కొనసాగిన కే కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో కొత్త నేతను కెసిఆర్ ఎంపిక చేశారు. లోక్‌సభలో బిఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. మొన్నటి ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్క సీటు కూడా దక్కలేదు. దీంతో తొలిసారి బిఆర్ఎస్ లోక్‌సభలో ప్రాతినిధ్యం కోల్పోయింది.



# వయనాడ్‌ను వదులుకున్న రాహుల్

**ఖర్గే నివాసంలో జరిగిన భేటీలో చర్చ**

**రాయబరేలి నుంచి ఎంపిగా కొనసాగాలని నిర్ణయం**

**వయనాడ్ నుంచి ప్రియాంక పోటీకి కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్**



**న్యూఢిల్లీ:** వయనాడ్, రాయబరేలి లోక్‌సభ స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు నియోజకవర్గాల్లో ఒక సీటును వదులుకోవాల్సి రావడంతో తమ కుటుంబానికి అండగా ఉన్న రాయబరేలిని రాహుల్ ఎంచుకున్నారు. వయనాడ్ సీటును వదులుకున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో సోమవారం సాయంత్రం జరిగిన సమావేశంలో ఈ కీల నిర్ణయం తీసుకున్నారు. వయనాడ్ నియోజకవర్గాన్ని రాహుల్ ఖాళీ చేయడంతో అక్కడ జరిగే ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా రాహుల్ సోదరి ప్రియాంక గాంధీ వాద్రా ని పోటీలోకి దింపాలని కూడా పార్టీ అగ్రనేతలు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రియాంక గాంధీ ఎన్నికల రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ఇదే మొదటిసారి కానుంది. ఖర్గే నివాసంలో జరిగిన సమావేశంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. రాహుల్ గాంధీ 2019 ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని అమేథీతో పాటు కేరళలోని వయనాడ్‌లో పోటీ చేయగా, అమేథీలో ఓటమిని చవిచూశారు. అయితే, వయనాడ్ నుంచి ఘనవిజయం సాధించారు. రాయబరేలి నుంచి వరుసగా ఎన్నికవుతూ వస్తున్న సోనియాగాంధీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరమవుతున్నట్టు ప్రకటించారు.

అనంతరం ఆమె రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీంతో అటు వయనాడ్‌తో పాటు ఇటు రాయబరేలి నుంచి కూడా వ్యూహాత్మకంగా రాహుల్‌ను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపింది. అందుకు తగ్గట్టే ఈ రెండు నియోజకవర్గాల్లోనూ రాహుల్ భారీ మెజారిటీతో గెలుపొందారు. అయితే, రెండు నియోజకవర్గాల్లో ఏదో ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సి రావడంతో కాంగ్రెస్ సోమవారంనాడు మరోసారి వ్యూహాత్మకంగా వ్యవహరించింది. వయనాడ్ సీటును రాహుల్ వదులుకోవడం ద్వారా అక్కడ జరిగే ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీని రంగంలోకి దించాలని, ప్రియాంకను తిరిగి గెలిపించడం ద్వారా రెండు సీట్లు తమకు చాలా కీలకమనే సంకేతాలు పంపాలని కాంగ్రెస్ నిర్ణయించుకుంది. రాయబరేలి సీటును రాహుల్ గాంధీ ఉంచుకోవాలని, వయనాడ్‌లో ప్రియాంక గాంధీని పోటీలోకి దింపాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకున్నట్టు సమావేశానంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీ వేణుగోపాల్ తెలిపారు. పార్టీ నిర్ణయంతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు. కేరళ ప్రజలకు ప్రియాంక అంటే చాలా ఇష్టమని, భారీ మెజారిటీతో ఆమె గెలుస్తారని అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఈ సార్వత్రిక ఎన్నికల్లో రెండు చోట్లా పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. వయనాడ్, రాయ్‌బరేలి నుంచి ఆయన గెలుపొందారు. వీటిలో ఏ స్థానాన్ని వదులుకుంటారని సర్వత్రా ఆసక్తి నెలకొంది. తాజాగా దీనిపై రాహుల్ నిర్ణయం తీసుకున్నారు. వయనాడ్ ఎంపీ సీటును ఆయన వదులుకోనున్నారు. రాయ్‌బరేలీ ఎంపీగా ఆయన కొనసాగనున్నారు. ఈ మేరకు ఏఐసీసీ భేటీలో ఈ అంశంపై చర్చ జరిగింది. రాహుల్‌గాంధీ వయనాడ్‌ను వదులుకుంటారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రకటించారు. దీంతో వయనాడ్‌లో జరగనున్న ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు ఆయన సోదరి, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీకి ఛాన్స్ దక్కింది. ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేయడం ఆమెకు ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ..

రాయ్‌బరేలీ కాంగ్రెస్ కంచుకోటగా పేరొందింది. అక్కడి ప్రజలు గాంధీ కుటుంబంపై ఎంతో అభిమానం చూపుతున్నారు. అందుకే ఆ స్థానాన్నే రాహుల్ ఎంచుకోవాలని పార్టీ నిర్ణయించింది. ఇది కాంగ్రెస్ పార్టీకి మేలు చేస్తుందని భావిస్తున్నాం. వయనాడ్ ప్రజలకు కూడా కాంగ్రెస్‌పై ఎనలేని అభిమానం చూపుతున్నారు. వారి కోసం ప్రియాంకను బరిలోకి దింపుతున్నాం' అని ఖర్గే వెల్లడించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. 'నా పోరాటానికి వయనాడ్ ప్రజలు ఎంతో మద్దతిచ్చారు. ఆ స్థానాన్ని వదులుకోవడానికి ఎంతో మదనపడ్డా. అక్కడి ప్రజలతో నా బంధం కొనసాగుతూనే ఉంటుంది. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటాం. ప్రియాంక వయనాడ్ ఉత్తమ ప్రతినిధి కాబోతుందని నమ్ముతున్నా అని రాహుల్ పేర్కొన్నారు. నేను మహిళనైనా వయనాడ్ నుంచి పోరాడగలను. రాహుల్ అక్కడ లేరనే భావనను వయనాడ్ ప్రజలకు కలగనివ్వను' అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.



# రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు పటిష్ఠ చర్యలు

**స్కూలు పిల్లల బ్యాగ్ ల తనిఖీకి నిర్ణయం**

**నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య**

**హైదరాబాద్:** ఇటీవల డ్రగ్స్ తీసుకున్న మహిళలో మార్పు కనిపించిందని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య తెలిపారు. కొన్ని నెలల కిందట డ్రగ్స్ తీసుకున్న మహిళకు పరీక్షల్లో పాజిటివ్ వచ్చిందని, తాజాగా నిర్వహించిన టెస్టుల్లో ఆమెకు నెగిటివ్ వచ్చిందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ముఖ్యంగా స్కూల్స్, కాలేజీల్లో మత్తుపదార్థాల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభం అయిన నేపథ్యంలో యాజమాన్యాలకు టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య పలు సూచనలు చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా డ్రగ్స్ నిర్మూలనకు యాజమాన్యాలు సహకరించాలని సందీప్ శాండిల్య కోరారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల స్కూల్ బ్యాగులను 100శాతం తనిఖీ చేయాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. బ్యాగుల్లో ఈ-సిగరెట్స్, గంజాయి, లిక్కర్ బాటిళ్లు ఉంటున్నాయని, అందుకే తప్పని సరిగా రోజూ వారి బ్యాగులు తనిఖీ చేయాలన్నారు. విద్యాసంస్థల్లో కొంతమంది సీనియర్లు జూనియర్లను డ్రగ్స్ కోసం ఉపయోగించుకుంటున్నారని, దీనిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. యాంటి డ్రగ్ కమిటీలు పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. పాఠశాల యాజమాన్యాలు ఒక రిటైర్డ్ పోలీస్‌ను రిక్రూట్ చేసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర యువత భవిష్యత్తు దృష్ట్యా డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## నేడు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

17వ విడత నిధులను విడుదల చేయనున్న ప్రధాని



**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం 2018లో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి వ్యవస్థను ప్రవేశపెట్టింది. వ్యవసాయం, సంబంధిత కార్యకలాపాలలో రైతులకు ఆర్థిక సహాయం అందించడం కేంద్ర ప్రభుత్వం లక్ష్యం. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.2,000 జమ చేస్తారు. ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 9.3 కోట్ల మంది రైతులు లబ్ది పొందారు. ఇక తాజాగా మూడోసారి ఏర్పాటైన నరేంద్ర మోదీ కొత్త ప్రభుత్వం ఇటీవల 17వ విడత సహాయాన్ని ప్రకటించింది. కొత్త ప్రభుత్వం తొలి సంతకంగా దాదాపు 20,000 కోట్ల రూపాయల మొత్తాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. అయితే, ఈ నిధులు రైతుల ఖాతాలో జమ అయ్యాయో లేదో వారి ఆన్‌లైన్ లో తనిఖీ చేయవచ్చు. పిఎం కిసాన్ పథకం 17వ విడత విడుదలైన తర్వాత., కృషి సఖిలుగా నియమించబడిన 30,000 కంటే ఎక్కువ స్వయం సహాయక బృందాలకు ప్రధాని మోడీ సర్టిఫికేట్‌లను మంజూరు చేస్తారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంతో సమన్వయంతో కేంద్ర వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన యొక్క 17వ విడతను 18 జూన్ 2024న ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. ఈ చర్య దేశవ్యాప్తంగా 9.3 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందని అంచనా. ఇందుకోసం మొత్తం రూ.20,000 కోట్లు ఖర్చు కానుంది. ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రకటించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు మరింత వేగవంతం

**టెక్నికల్ ఆధారాలను సేకరించిన దర్యాప్తు బృందం**

**కొండాపూర్ కన్వర్జెన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌లో సోదాలు**



**హైదరాబాద్:** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ సంచలనం సృష్టించింది. ఈ కేసులో పోలీసులు మరింత వేగం పెంచారు. తాజాగా, ఈ కేసులో మరో కీలక మలుపు చోటుచేసుకుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, ఓ చానల్ ఓనర్ శ్రవణ్ రావును త్వరలోనే అమెరికా నుంచి రానున్నారు. వీళ్లను తీసుకొచ్చేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. తాజాగా, ఈ కేసులో కీలకమైన టెక్నికల్ ఆధారాలను దర్యాప్తు బృందం సేకరించింది. హైదరాబాద్ పట్టణంలోని కొండాపూర్‌లో కన్వర్జెన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌లో దర్యాప్తు అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ మేరకు కన్జర్వేషన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌లో మూడు సర్వర్లు, హార్డ్ డిస్క్‌లతో పాటు ఐదు మాక్ మినీ డివైజ్‌లు సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటు ఆ సంస్థ డైరెక్టర్ పాల్ రవికుమార్‌కు నోటీసులు అందించారు. అనంతరం ఆయనను విచారణ చేస్తున్నారు. ఈ కేసులో కీలకమైన ఆధారాలను ఆయన నుంచి సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే టెక్నికల్ ఎవిడెన్స్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు రాబట్టినట్లు సిట్ వెల్లడించింది. కన్జర్వేషన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌లో పనిచేసే ఓ సీనియర్ మేనేజర్ రాగి అనంత చారి, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఓలేటి సీతారం శ్రీనివాస్‌ల స్టేట్‌బమెంట్ తదితర విషయాలను రికార్డు చేశారు. అనంతరం కన్జర్వేషన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ పరికరాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. అయితే ఆ సంస్థ డైరెక్టర్ పాల్ రవికుమార్ 160 సీఆర్పీసీ నోటీస్ జారీ చేసి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఈ కేసులో సిట్ ముమ్మరంగా దర్యాప్తు చేపడుతోంది. త్వరలోనే మరిన్ని కీలక ఆధారాలు వెల్లడించనున్నట్లు సీట్ పేర్కొంది.

## ఖైరతాబాద్ వినాయకుడి ఎత్తు 70 అడుగులు

**70 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా భారీగా నిర్మాణం**

**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వెల్లడి**



**హైదరాబాద్:** వినాయక చవితి కోసం ఖైరతాబాద్‌లో నెలకొల్పే భారీ గణపతి విగ్రహం ఎత్తు ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. ఈ అత్యంత ఎత్తైన విగ్రహం తయారీ మొదలుపెట్టినప్పటి నుంచి ప్రతిష్ఠించి, పూజలందుకొని నిమజ్జనం జరిగే వరకూ ఏటా ఎంతో ప్రత్యేకత సంతరించుకుంటుంది. అంతటి ప్రాముఖ్యం ఉన్న ఖైరతాబాద్ గణెశిషుడి విగ్రహం తయారీ కోసం తొలుత కర్ర పూజ నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తుంది. ఆ కర్రపూజను నేడు నిర్వాహకులు జరిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ 7న వినాయక చవితి పండుగ రానుంది. అప్పుడు ప్రతిష్ఠించబోయే భారీ గణనాథుడి విగ్రహ తయారీ పనులు ఇప్పటి నుంచే తయారు చేయడం మొదలుపెట్టారు. ఈ వినాయక విగ్రహం ఏర్పాటుకు నేడు కర్ర పూజ జరిగింది. ఈ కర్ర పూజ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్నారు. కర్రపూజ పూర్తయిన తర్వాత ఎమ్మెల్యే దానం నాగేందర్ మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్‌లో పర్యావరణహిత విగ్రహం ఏర్పాటు చేస్తామని.. సంప్రదాయం ప్రకారం నేడు కర్రపూజ చేసి విగ్రహం తయారీని ప్రారంభించామని చెప్పారు. గతంలో కంటే మెరుగ్గా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిన విషయాన్ని చెప్పారు. దాని ప్రకారం అన్ని విభాగాలను సిద్ధం చేస్తున్నామని.. రాబోయే రెండుమూడు రోజుల్లో ఉత్సవ కమిటీలతో సమావేశం జరుపుతామని దానం నాగేందర్ చెప్పారు. వచ్చిన ప్రతి భక్తుడికి ప్రసాదం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని దానం నాగేందర్ చెప్పారుఖైరతాబాద్ గణపతిని నెలకొల్పడం మొదలుపెట్టి.. ఈ ఏడాదితో 70 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈసారి 70 అడుగుల మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించాలని నిర్వహకులు నిర్ణయించినట్లు దానం చెప్పారు.

## ప్రజలకోసం ఎక్కడికైనా పోతా.. ఏమైనా చేస్తా..!



**హైదరాబాద్:** మల్కాజ్‌గిరి అసెంబ్లీ పరిధిలోని సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ పని తీరు ఉండాలి తప్ప స్టాటిక్ గా ఉండకూడదు అని తెలిపారు. ప్రతి చెరువు ఊరికి కన్నతల్లిలాగా పని చేసేది.. మనకు మంచినీళ్లు ఇచ్చింది, రజకులకు చాకిరేవు అయింది, మత్స్యకారులకు మత్స్య సంపద అయింది, చెరువు ఎండిపోతే బతుకు ఎండి పోతుంది కాబట్టి చెరువులను కాపాడుకున్నాము..

కన్నతల్లి పాత్ర పోషించిన చెరువు ఇవాళ దుర్గంధపూరితంగా మారిపోయింది అని ఆయన ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రులతో కొట్లాడను అదే విధంగా సమస్యల పరిష్కారానికి మళ్లీ వారి దగ్గరికి వెళ్లే వాడిని అని చెప్పారు. కానీ, ఇప్పుడు ఆ సిస్టం లేదు.. ఏ సమస్య అయినా ముఖ్యమంత్రికి చెప్పే వాతావరణం ఉండాలి కానీ ఒక రాంగ్ ప్రాక్టీస్ రాజ్యమేలుతుంది ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు.నేను మాత్రం ఏ పార్టీ ఎమ్మెల్యే అయిన, ఏ పార్టీ ప్రభుత్వంలో ఉన్న నాకున్న ఆలోచన ఒకటే.. ప్రజల సమస్యల కోసం ఎక్కడికైనా పోతా, ఎవరి దగ్గరకైనా పోతా, ఏ దరఖాస్తు అయిన ఇస్తా అని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.



# రాజ్‌తరుణ్...భలే ఉన్నాడే



రాజ్ తరుణ్, మనీషా కంద్కూర్ జంటగా జె శివసాయి వర్ధన్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'భలే ఉన్నాడే'. డైరెక్టర్ మారుతి సమర్పణలో ఎన్వీ కిరణ్ కుమార్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే టీజర్‌తో పాటు ఒక సాంగ్‌తో ఇంప్రెస్ చేసిన టీమ్.. తాజాగా ఈ మూవీ నుంచి 'సెట్ అవుతుందా' అంటూ సాగే సెకండ్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. శేఖర్ చంద్ర కంపోజ్ చేసిన ఈ మెలోడీకి కృష్ణ కాంత్ క్యాచీ లిరిక్స్ రాశాడు. కపిల్ కపిలన్ పాడిన విధానం ఆకట్టుకుంది. 'ఏమవునో ఏమవునో.. ఈ జంట ఏమవునో.. ఎందాక సాగేనో ఈ పయనం తెలుసా.. అణకువతో ఉంటారే ఒకరు.. కల కంటూ ఉంటారు ఇంకొకరు.. ఈ జంట కలిసేదేలా.. సెట్ అవుతుందా పెయిర్.. రైటో రాంగో వీరు.. మిస్టరీ వీడేదెప్పుడో తెలుసా..ఇద్దరి లోకాలే వేరు.. ఎవరు తగ్గేలా లేరు.. గమ్యం చేరే దారే తెలుసా' అంటూ సాగిన పాటలో రాజ్ తరుణ్, మనీషా జంట ఎలా కలుసుకుంటారనే దానిపై ఆసక్తిని పెంచేలా ఉంది. సింగీతం శ్రీనివాస్, అభిరామి, లీలా శాంసన్, వీటీవీ గణెశిష్, హైపర్ ఆది, కృష్ణ భగవాన్, గోపరాజు రమణ, శ్రీకాంత్ అయ్యంగార్, సుదర్శన్ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ మూవీ రిలీజ్ డేట్‌ను త్వరలోనే అనౌన్స్ చేయనున్నారు.



## వరుణ్ ఫెయిల్యూర్ హీరో కాదు
### ఎమోషనల్ అయిన భార్య వితిక

వరుణ్ సందేశ్ ఫెయిల్యూర్ హీరో అని కొందరు అనడంపై ఆయన భార్య వితిక ఎమోషనల్ అయ్యారు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చిన వరుణ్ గత 17 ఏళ్లుగా సినిమాలు చేశారని చెప్పుకొచ్చారు. సినిమాలు వద్దనుకుని అన్నీ సర్దుకుని వెళ్తే వాళ్లు ఫెయిల్యూర్. కానీ వరుణ్ మాత్రం చిత్రపరిశ్రమనే నమ్మకుని సినిమాలు చేస్తున్నారని వితిక తెలిపింది. ఏదోక రోజు వితిక హిట్ కొడుతారంటూ వితిక ఎమోషనల్ అయ్యారు. వరుణ్ సందేశ్ హీరోగా నింద అనే సినిమా తెరకెక్కుతుంది. ది ఫర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజేష్ జగన్నాథం నిర్మాతగా, దర్శకుడిగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను 2024 జూన్ 21వ తేదీన రిలీజ్ చేయనున్నారు. మూవీ ప్రమోషన్ లో భాగంగా మేకర్స్ ఆదివారం రోజున ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి వితిక కూడా హాజరయ్యారు. నింద సినిమాలో శ్రేయారాణి, ఆనీ, క్యూ మధు హీరోయిన్లుగా నటిస్తోన్నారు. తనికెళ్ల భరణి, భద్రమ్, సూర్య, చత్రపతి శేఖర్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన హ్యాపీడేస్ సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోగా ఎంట్రీ ఇచ్చాడు వరుణ్ సందేశ్. ఆ తరువాత కొత్త బంగారులోకం, ఏమైంది ఈవేళ, చమ్మక్ చల్లో వంటి చిత్రాలు మంచి హీరోగా నిలబెట్టాయి. ఆ తరువాత కథల ఎంపికలో జాగ్రత్తగా వ్యవహరించడంతో చాలా ఫెయిల్యూర్స్ వచ్చాయి.



## మల్టీస్టారర్ మూవీలో నాగశౌర్య



త్వరలోనే ఒక పెద్ద మల్టీ స్టారర్ సినిమా ప్రారంభం కానుంది అని తెలుస్తోంది. ఇందులో మలయాళం సూపర్ స్టార్ దుల్కర్ సల్మాన్, తెలుగు నటుడు నాగశౌర్యలతో పాటుగా రష్మిక మందన్న కూడా ప్రధాన పాత్రలో ఒక మల్టి స్టారర్ సినిమా మొదలవబోతోంది అని, ఈ సినిమాని ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించనున్నారని తెలుస్తోంది. ఈ సినిమాకి దర్శకుడిగా ఒక యువకుడు రవి అనే అనే ఒక యువకుడు పరిచయం అవుతున్నట్టుగా సమాచారం. రవి ఇంతకు ముందు దర్శకుడు పరశురామ్ దగ్గర ఒక సినిమాకి పని చేసినట్టుగా తెలుస్తోంది. అతని ఒక కొత్త కథని రాసుకొని అది దుల్కర్ సల్మాన్ కి వినిపించినట్టుగా తెలుస్తోంది. దుల్కర్ కి ఆ కథ నచ్చి వెంటనే ఆ సినిమా చేద్దామని చెప్పారని, ఆ తరువాత నాగ శౌర్య కూడా అందులో ఒక ప్రధాన పాత్రలో కనపడతారని, వీరికి తోడుగా నేషనల్ క్రష్ రష్మిక మందన్న కూడా ఇంకో ప్రధాన పాత్రలో కనిపించబోతోంది తెలిసింది. కథ వినగానే పైన చెప్పిన నటీనటులు ఎంతో ఆసక్తికాగా ఈ సినిమా చెయ్యాలన్న కుతూహలం కనబరిచారని తెలుస్తోంది. వీరితో పాటుగా ఇందులో ఇంకొక కథానాయిక కూడా ఉంటుందని, అలాగే ప్రముఖ క్యారెక్టర్ నటులు రమ్య కృష్ణ, సత్య రాజ్, రావు రమేష్ లతో పాటు ఇంకా ప్రముఖ క్యారెక్టర్ నటులు ఇందులో ఉంటారని తెలుస్తోంది. ఈ సినిమా ఒక హై బ్జడెట్ సినిమాగా రూపు దిద్దుకుంటోందని, ఈ సినిమా కథకి చాలామంది నటులు అవసరం ఉందని కూడా తెలిసింది. దర్శకుడు రవి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నదని, కొత్తవాడైన అతనికి కథపై చాలా క్లారిటీ ఉందని, అలాగే సినిమా ఎలా చెయ్యాలో కూడా ఇంకా క్లారిటీ ఉందని, ఈ సినిమాకి స్క్రీన్ ప్లే ప్రధానంగా ఒక ఆకర్షణ అని, అందుకే ఇదొక మల్టి స్టారర్ సినిమాగా తెరకెక్కించనున్నాడని అర్థం అవుతోంది.

## పుష్ప-2 వాయిదా తప్పదా ?



పాన్ ఇండియా, గ్లోబల్ మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మోస్ట్ అవెయిటెడ్ టాలీవుడ్ సినిమా పుష్ప ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సీక్వెల్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 15న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారని తెలిసిందే. అయితే కొన్ని రోజులుగా సినిమా విడుదల వాయిదా పడుతుందంటూ వార్తలు షికార్లు చేస్తున్నాయి. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ సినిమాకు సంబంధించిన చాలా వర్క్ పెండింగ్‌లో ఉండటమే వాయిదాకు కారణమని టాక్ నడుస్తోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇటీవలే లాంఛ్ చేసిన కపుల్ సాంగ్ సూసేకి పాట తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, బెంగాలీ భాషల్లో నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. యూట్యూబ్‌లో 100 మిలియన్లకుపైగా వ్యూస్, 1.67 మిలియన్లకుపైగా లైక్స్‌లో నంబర్ వన్ స్థానంలో ట్రెండింగ్‌లో నిలిచిందని తెలిసిందే. దీంతోపాటు ఫస్ట్ సింగిల్ పుష్ప పుష్ప సాంగ్ కూడా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. పుష్ప ది రూల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## కత్తిలా దూసుకు వస్తున్న ప్రీతి ముకుందన్



కొత్త సినిమా హీరోయిన్ల జాబితాలో ఇప్పుడు ముకుంద కూడా చేరింది. ప్రస్తుతం మలయాళ సినీ ఇండస్ట్రీలో అనశ్వర రాజన్, మమితా బైజు.. కన్నడ నాట రుక్మిణీ వసంత్ , సప్తమి గౌడ వంటి నవ కథానాయికలు వరుస చిత్రాలతో దుమ్ము రేపుతున్నారు. అదే కోవలో బాలీవుడ్‌లో రష్మిక , కృతి సనన్ , తమిళంలో ఇవానా, ప్రియాంక మోహన్ కుర్రకారు కలల రాణులుగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలుగు నాట అయేషా ఖాన్ , ప్రీతి ముకుందన్ ఆ జాబితాలో చేరారు. ఇప్పటికే అయేషా ఖాన్ పాత్రతో సంబంధం లేకుండా ఐటం సాంగ్స్, చిన్న క్యారెక్టర్స్‌తో తెలుగులో అర డజన్ చిత్రాల వరకు చేస్తుండగా.. రీసెంట్‌గా వచ్చిన ఓం భీం భుష్ చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన ప్రీతి ముకుందన్ క్రమంగా వరుస ఛాన్సులను దక్కించుకుంటూ అగ్ర స్థానానికి చేరేలా కనిపిస్తోంది. తాజాగా అమె నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం కన్నప్ప నుంచి అమె స్టిల్స్ బయటకి వచ్చాక ఇప్పుడు అందరి దృష్టి ఈ అమ్మడిపై పడింది. గత నెలలో ఈ అమ్మడు తమిళంలో కెవిన్‌తో నటించిన స్టార్ అనే సినిమాతోనూ ఆకట్టుకుని అందరి అటెన్షన్‌ను తన వైపు తిప్పుకుంది. తమిళనాడుకు చెందిన ప్రీతి ముకుందన్ మంచి క్లాసికల్ డ్యాన్సర్. ఇప్పటికే చెన్నై షాపింగ్ మాల్ వంటి చాలా షోరూంస్ ప్రమోషన్స్ కార్యక్రమాలతో తమిళ, తెలుగు నాట బాగా పాపులర్ అయింది. ఈ క్రమంలోనే ఇటీవలే శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీం బుష్ చిత్రంతో హీరోయిన్‌గా ఆరంగేట్రం చేసింది. ఆ వెంటనే మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్పలో అవకాశం దక్కించుకుంది. తాజాగా ఈ సినిమా టీజర్ రిలీజ్ చేయగా అందులో ప్రీతి విజువల్స్ అందరినీ మెస్మరైజ్ చేశాయి. చాలామంది ఇందులో ప్రభాస్ లుక్స్ తర్వాత ఈ అమ్మడి గురించే ఎక్కువగా మాట్లాడు కుంటున్నారంటే అతిశయోక్తి కాదు. దీంతో యూత్ ఎవరీ ప్రీతి అంటూ సెర్చ్ చేస్తున్నారు. ఈ అమ్మడు రాబోవు రోజుల్లో అగ్ర స్థానానికి వెళ్లే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## థాయిలాండ్ బయలుదేరిన దేవర



జూ.ఎన్టీఆర్ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. 'దేవర' సినిమా కీలక షెడ్యూల్‌ను గోవాలో పూర్తి చేసుకుని ఇటీవల హైదరాబాద్ చేరుకున్నారు. సోమవారం తాజా షెడ్యూల్ కోసం థాయిలాండ్ పయనమయ్యారు. అక్కడ ఓ పాట, కీలక సన్నివేశాలు చిత్రీకరణ చేయనున్నారని సమాచారం. .
ఆయనతోపాటు భార్య లక్ష్మీ ప్రణతి, పిల్లలు కూడా వెళ్లారు. ఆదివారం సాయంత్రం కథానాయిక జాన్వీకపూర్ కూడా థాయ్‌ల్యాండ్‌కు బయలుదేరారు. ఎయిర్‌పోర్ట్‌కి వెళ్తున్న ఈ ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అభిమానులు ఆ వీడియోలను షేర్ చేస్తున్నారు. అయితే షూటింగ్‌తోపాటు తన కుటుంబంతో సరదాగా గడపడానికి కూడా ట్రిప్ వేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్లు, గ్లింప్స్ ప్రేక్షకుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. సరైన హిట్ కోసం కొరటాల శివ శాయశక్తులు ప్రయత్నాలు చేస్తున్నారు. పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని సుధాకర్ మిక్కిలినేని, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శ్రుతీ మరాఠే, ప్రకాశరాజ్, మురళీశర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మొదటి భాగాన్ని సెప్టెంబర్ 27న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.




## కల్కిలో భైరవ యాంథమ్ ఫుల్ వీడియో విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నాగ్ అశ్విన్ కాంబోలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'కల్కి ఏడీ 2898 సినిమా ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో మేకర్స్ ప్రమోషన్స్ వేగం పెంచారు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌లు విడుదల చేయగా యూట్యూబ్‌లో దూసుకుపోతున్నాయి. ఇప్పుడు తాజాగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు. గత శుక్రవారం 'ఇండియా బిగ్గెస్ట్ సాంగ్ రిలీజ్ అయ్యేందుకు సిద్ధంగా ఉంది వేచి ఉండండి అంటూ కల్కి టీమ్ రాసుకోచ్చిన విషయం తెలిసిందే.తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ భైరవ యాంథెమ్ ఫుల్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ఇక ఈ పాటను ప్రముఖ పంజాబీ గాయకుడు, నటుడు దిల్జిత్ దోసంజ్ పాడాడు. సంతోశ్ నారాయణ్ సంగీతం అందించాడు.